అందరివాడు అంబేద్కర్

• ఘనంగా జయంతి • నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, నాయకులు • కేక్ కట్ చేసి సంబురాలు • పలు ప్రాంతాల్లో ర్యాలీలు



తాండూరు: అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి



పరిగిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

పరిగి, ఏప్రిల్ 14: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని ఆదివారం పరిగిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరిగి పట్ట ణంలోని అంబేద్కర్ విగ్రహానికి చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎ.సురేందర్, వైస్ ఎంపీపీ కె.సత్యనారాయణ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎస్.భాస్కర్, నాయకులు బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఎ.కృష్ణ, బి.రవి కుమార్, హన్మంతు, ఆంజనేయులు, కౌన్సిలర్లు ఎదిరె కృష్ణ, బి.నాగేశ్వర్, టి. వెంకటేశ్, ప్రజా సంఘాల నాయకులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే అన్ని వర్గాలకు అవకాశాలు దక్కాయని వారు పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలన్నారు.

తాండూరు: అంబేద్కర్ 133వ జయంతిని రాజకీయ పార్టీల నేతలు, కులసంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఆదివారం తాండూరు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. తాండూరు పట్టణంతో పాటు తాండూరు, యాలాల, పెద్దేముల్, బషీరాబాద్ మండలాల్లోని పల్లెల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. తాండూరులో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న, వైస్ చైర్‌పర్సన్ దీపతో పాటు కౌన్సిలర్లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ అంటరానితనం, అసమానతలను అంతమొందించి వెనుకబడిన కులాలు, తెగల వారికి స్వేచ్ఛను, ఆత్మగౌరవాన్ని ప్రసాదించాడని పేర్కొన్నారు. నేటి తరం వారి మార్గంలో నడవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నేతలు పాల్గొన్నారు.

కొడంగల్: అంబేద్కర్ అందరివాడని ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి కొనియాడారు. రాజ్యాంగం ద్వారా ప్రజలందరికీ హక్కులు, బాధ్యతలు ఇచ్చిన దూరదృష్టి కలిగిన విజ్ఞాని అని ఆయన ఆశయాలను, సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని వారు పేర్కొన్నారు. ఆదివారం బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మండల పరిధిలోని గ్రామాల్లో ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భాగంగా పట్టణంలో అంబేద్కర్ యువజన సంఘం

పరిగి నియోజకవర్గం పూడూరు మండల కేంద్రంలో

ఆధ్వర్యంలో జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీనగర్ నుంచి అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు శివకుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రశాంత్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రమేశ్, రమేశ్‌బాబు, కృష్ణంరాజు, దాము, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

దోమ: అంబేద్కర్ ఆదర్శప్రాయుడని సర్పంచ్‌ల సంఘం మండల మాజీ అధ్యక్షుడు రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలి విజయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. దోమ మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతకు ముందు కేక్ కట్ చేసి పరస్పరం తినిపించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అంబేద్కర్ అడుగు జాడల్లో నడిచి సమసమాజ స్థాపనకు కృషి చేయాలన్నారు. అలాగే మండల పరిధిలోని అయినాపూర్, దిర్సంపల్లి, బొంపల్లి, బడెంపల్లి, మల్లేపల్లి, దాదాపూర్ తదితర గ్రామాల్లో అంబేద్కర్ జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటయ్య, లింగన్‌పల్లి యువ నాయకుడు వెంకటయ్య, యువ నాయకుడు శివకుమార్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు రమేశ్, అంబేద్కర్ సంఘం నాయకులు జంగయ్య, యాదయ్య, సురేందర్, కృష్ణ, రాములు, నర్సింహులు, రాజు, ఆయా గ్రామాల అంబేద్కర్ సంఘాల నాయకులు, మాజీ సర్పంచ్‌లు, ఎంసీటీసీలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

కులకచర్ల : మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో అంబేద్కర్ జయంతిని అంబేద్కర్ యువజన సంఘాలు, దళిత సంఘాలు, పలు యువజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కులకచర్లలో పలువురు ప్రముఖులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కులకచర్ల పీఏసీఎస్ చైర్మన్ మొగులయ్య, దళిత యువశక్తి యువజన సంఘం అధ్యక్షుడు భరత్‌కుమార్, దళిత సంఘం నాయకులు రాములు, నాయకులు రాంరెడ్డి,

కొడంగల్‌లో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ, మున్సిపల్ చైర్మన్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు

కులకచర్ల మండల కేంద్రంలో..

పెద్దేముల్ మండలం గోపాల్‌పూర్‌లో..

తాండూరు నియోజకవర్గం యాలాలలో..



పరిగి నియోజకవర్గం దోమ మండల కేంద్రంలో

భీంరెడ్డి, సొమ్యావెంకట్‌రాంరెడ్డి, లక్ష్మయ్య, నర్సింహులు, వెంకటేశ్, లక్ష్మయ్య, గోపాల్‌నాయక్, వెంకటయ్యగౌడ్, వెంకట్‌రాములు, కృష్ణయ్యగౌడ్, శాంతీరంగ్య, ఎంపీటీసీ ఆనందం, పలు గ్రామాల దళిత సంఘాల నాయకులు, అంబేద్కర్ సంఘాల నాయకులు, అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు. ముజాహిద్‌పూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆంజనేయులు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. చౌడాపూర్ మండల కేంద్రంలో దళితసంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రాందాస్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అశోక్, దళిత, అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు, సభ్యులు, అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.

పెద్దేముల్: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సంఘాల నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలో ముస్లిం వెల్ఫేర్ యూత్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొని పలువురికి జ్యూస్‌ను కూడా అందజేశారు. కార్యక్రమంలో పెద్దేముల్ జైభీమ్ యూత్, పలు సంఘాల ప్రతినిధులు, యువకులు నాయకులు మహిపాల్ రెడ్డి, నర్సింహులు, ఎండీ రియాజ్, ముస్లిం వెల్ఫేర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

యాలాల: మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వ హించారు. మాజీ జడ్పీటీసీ శ్రీనివాస అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్కయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గప్ప, నర్సింహులు పాల్గొన్నారు.

బొంరాస్‌పేట : అంబేద్కర్ జయంతిని ఆదివారం బొంరాస్‌పేట, దుద్యాల మండలాల్లో ఘనంగా నిర్వహించారు. బొంరాస్‌పేటలోని ఎంఆర్‌సీ కార్యాలయ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి టీవీవీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు బాకారం చంద్రశేఖర్, గోపాల్, తోలు వెంకటయ్య తదితరులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భూలక్ష్మీ దేవాలయం చౌరస్తాలో, మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో అంబేద్కర్ విగ్రహానికి యువజన సంఘాల నాయకులు, పంచాయతీ కార్యదర్శులు అంబేద్కర్‌కు నివాళి అర్పించారు.

వికారాబాద్ : అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కన్వీనర్ రవీందర్ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కో కన్వీనర్లు మంగలి నరేశ్, యాదగిరి, వెంకటేశ్, మల్లికార్జున్, ఆయా మండల కన్వీనర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ధారూరు : మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం మండల పరిధిలోని కుక్కింద, అంతారం, ధారూరు, నర్సాపూర్, మున్నూర్‌సోమారం, నాగసముందర్, తరిగోపుల, నాగారం తదితర గ్రామాల్లో పలువురు నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ పెద్దలు, అధికారులు పాల్గొన్నారు

తాండూరు రూరల్ : తాండూరు మండలంలోని పలు గ్రామాల్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. చెంగోల్ గ్రామంలో జడ్పీటీసీ గౌడి మంజుల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బెల్కటూర్, మిట్టబాసుపల్లి, గుంతబాసుపల్లి, గౌతాపూర్ తదితర గ్రామాల్లో బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్సై విఠల్‌రెడ్డి, ఎంపీటీసీలు రాజమణి, నరేందర్‌రెడ్డి, శకుంతల, మాజీ సర్పంచ్‌లు రాజప్ప, నరేందర్‌రెడ్డి, జగదీశ్, తదితరులు పాల్గొన్నారు.

పూడూరు : మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఆదివారం పూడూరు, అంగడి చిట్టంపల్లి, పెద్ద ఉమ్మెంతాల్, కంకల్, కండ్లపల్లి, నిజాంపేట్ మేడిపల్లి, చన్గోముల్, మీర్జాపూర్ తదితర గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహానికి పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, సంఘం నాయకులు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ మల్లేశం, నాయకులు వెంకటయ్య, నర్సింహులు, శ్రీనివాస్, రాజేందర్, తాజోద్దీన్, ఎంపీటీసీ సురేందర్, ఎండీ శకీల్, రమేశ్, రవి, విఠలయ్య, అన్వర్, కిష్టయ్య, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్ నియోజకవర్గం అంతారం గ్రామంలో..

పరిగి నియోజకవర్గం పూడూరు మండల కేంద్రంలో

బొంరాస్‌పేట ఎంఆర్‌సీ కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న టీవీవీ నాయకులు

తాండూరు రూరల్ : తాండూరు మండలం బెల్కటూర్‌లో

అంబేద్కర్ విజ్ఞాన కేంద్ర భవన నిర్మాణానికి కృషి



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి

కొడంగల్, ఏప్రిల్ 14: అంబేద్కర్ విజ్ఞాన కేంద్ర భవన నిర్మాణానికి స్థలం ఇదివరకే కేటాయింపు జరిగిందని అయితే నిర్మాణ పనులు ప్రారంభం కాలేకపోయాయని మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో అంబేద్కర్ విజ్ఞాన కేంద్ర భవన నిర్మాణానికి గతంలోనే వెయ్యి గజాల స్థలం కేటాయింపు జరిగిందని, భవన నిర్మాణం ప్రారంభం కాలేకపోవడంతో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు భవన నిర్మాణాన్ని చేపట్టాలని వినతి పత్రాన్ని అందించినట్లు తెలిపారు. భవన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు తిరుపతిరెడ్డికి వివరించి సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళతామన్నారు. విజ్ఞాన భవనంలో అంబేద్కర్ జీవిత చరిత్రను, ఆయన ఆశయాలకు అనుగుణంగా ఉండే మినీ లైబ్రరీతో పాటు మిని ఫంక్షన్ హాల్, ఆటలు ఆడుకునే విధంగా ఇండోర్ స్టేడియం వంటి సౌకర్యాలతో భవన నిర్మాణం జరిగే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మురారి వాశిష్ట, దాము, జూనియక్ కృష్ణంరాజు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం



వికారాబాద్, ఏప్రిల్ 14: వికారాబాద్ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన అశోక్ కుమార్‌ను వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆనంద్ అభినందించారు. ఆదివారం ఆనంద్ నివాసంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్‌కుమార్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్ రామస్వామి, కృష్ణ, రాములు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు మూర్తుజా అలీ, మల్లేశం, కిషోర్, బుచ్చి రెడ్డి, లక్ష్మణ్, నాగరాజు, శివరాజు, కృష్ణ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

కొడంగల్, ఏప్రిల్ 14: అగ్ని ప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్ఎఫ్‌వో టీ.ప్రభాకర్ తెలిపారు. ఆదివారం స్థానిక అగ్నిమాపక కార్యాలయంలో అగ్ని ప్రమాద నివారణ వారోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అమరులైన జవాన్లకు నివాళి ఘటించారు. అనంతరం అగ్ని ప్రమాదాలపై నివారణపై అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు ఏవిధంగా జరుగుతాయి, ముందస్తు చర్యలు ఏవిధంగా పాటించాలి, ప్రమాదం సంభవించినప్పుడు చేపట్టాల్సిన చర్యలు వంటి అంశాలపై వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ సిబ్బంది మతిన్, ఆనంద్, భీమ్‌రెడ్డి,మోతీలాల్, భానుప్రసాద్, వెంకటప్ప పాల్గొన్నారు.

వీరశైవ సమాజం నూతన కార్యవర్గం ..

బొంరాస్‌పేట, ఏప్రిల్ 14 : మండల వీరశైవ సమాజం నూతన కార్యవర్గాన్ని ఆది వారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని నాగిరెడ్డిపల్లి శ్రీపరమేశ్వర దేవాలయంలో మండల వీరశైవులు సమావేశమై యువజన, మహిళా కమిటీలను కూడా ఎన్నుకున్నారు. మండల వీరశైవ సమాజం గౌరవ అధ్యక్షుడిగా జంగం జగదీశ్వరయ్య, అధ్యక్షుడిగా ఉప్పు జగదీశ్వర్, ఉపాధ్యక్షులుగా విశ్వేశ్వర్, శెట్టి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా మిఠాయి విశ్వనాథ్, కార్యదర్శులుగా ప్రవీణ్‌కుమార్, ఉమాశంకర్, పత్తి విశ్వనాథం, కోశాధికారిగా శేఖరయ్యలను ఎన్నుకున్నారు. వీరశైవ యువజన సంఘం మండల అధ్యక్షునిగా చిమ్మి మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శిగా విజయకుమార్, మండల మహిళా కమిటీ గౌరవ అధ్యక్షురాలిగా శెట్టి గౌరమ్మ, ప్రధాన కార్యదర్శిగా అవుటి జగదీశ్వరిలను ఎన్నుకున్నారు.

కోస్గి సమావేశానికి తరలి రావాలి

బొంరాస్‌పేట, ఏప్రిల్ 14 : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం కోస్గి పట్టణంలో నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశానికి మండలంలోని పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోట్ల యాదగిరి ఒక ప్రకటనలో కోరారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి హరీష్‌రావు, ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిలు హాజరవుతున్నారని ఆయన తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
FINANCIAL SERVICES
★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311979_All
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



పూడూరు,ఏప్రిల్ 14 పూడూరు మండలం రాకంచర్ల శ్రీ లక్ష్మీనర్సింహ్మస్వామి దేవాలయంలో ఆదివారం చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సురేందర్, పీఏసీఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి, ఆనం దం, మాజీ సర్పంచ్ పెంటయ్య, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి,రఘునాథ్‌రెడ్డి, వెంక టేశ్వర్‌రెడ్డి, సుబాన్‌రెడ్డి, అజీంపటేల్, శ్రీనివాస్, షకీల్, తాజోద్దీన్, .బాస్కర్, నారాయణ పాల్గొన్నారు.

ధ్యానంతో రోగాలు దూరం..

కులకచర్ల, ఏప్రిల్ 14 : ధ్యానంతో వ్యాధులను నివారించుకోవచ్చునని పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ ధ్యాన ప్రచార కార్యదర్శి ఆంజనేయరెడ్డి, ధ్యాన ప్రచార కార్యదర్శి బాలకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చాకల్‌పల్లి, మొగుళ్లపల్లి, కిష్టంపల్లి గ్రామాల్లో ప్రజలకు ధాన్యం వల్ల పొందే లాభాలను వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల చేత 15 నిమిషాలు ధ్యానం చేయించడం వలన జ్ఞాపక శక్తి, ఏకాగ్రత, ఆత్మస్థైర్యం లభించి రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు.

నేడు మండల సమావేశం

పెద్దేముల్, ఏప్రిల్ 14 : పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున 'మాడల్ కోడ్ ఆఫ్ కండక్ట్' నియమ నిబంధనలకు లోబడి మండల పరిషత్ అధ్యక్షురాలు టి.అనురాధరమేశ్ అనుమతి మేరకు సోమవారం ఉదయం 11 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో మండల పరిషత్ సర్వ సభ్య సమావేశాన్ని నిర్వ హిస్తున్నట్లు మండల ఇన్‌చార్జి ఎంపీడీవో జర్నప్ప ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సమా వేశానికి మండల ప్రజాపరిషత్ సభ్యులు(ఎంపీటీసీ సభ్యులు), వివిధ శాఖల మండల స్థాయి అధికా రులు సకాలంలో హాజరై సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962